క్లుప్తంగా

యారన్ డిపోతోనే ప్రభుత్వ ఆర్డర్లు ఉత్పత్తి చేయాలి



కేకేకు వినతిపత్రం ఇస్తున్న పంతం రవి

సిరిసిల్లటౌన్: ప్రభుత్వ యారన్ డిపో ద్వారానే సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు ఇచ్చే ఆర్డర్ల గుడ్డను ఉత్పత్తి చేయాలని సీపీఐ కార్యదర్శి పంతం రవి, ఆసాముల సంఘం అధ్యక్షుడు సిరిసిల్ల రవీందర్ కోరారు. పార్టీ ఆధ్వర్యంలో సోమవారం కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్ రెడ్డికి వినతిపత్రం అందించి మాట్లాడారు. వస్త్ర పరిశ్రమలో యజమానులే కాకుండా చిన్నతరగతి వ్యాపారస్తులు, ఆసాములకు యారం డిపో ద్వారా నూలు అందించి ప్రభుత్వానికి అవసరమైన గుడ్డను ఉత్పత్తి చేయించుకోవాలన్నారు. గతంలో మాదిరిగా కొద్దిమంది యజమానుల చేతుల్లోకి ప్రభుత్వ ఆర్డర్లు వెళ్లే ప్రమాదం ఉందని, ఇది కార్మికులు, ఆసాములకు ఏమాత్రం ప్రయోజనం చేకూర్చదన్నారు. యారన్ డిపో ద్వారానే నూలు అందించి మ్యాక్స్ సొసైటీల ద్వారా ఆర్డర్లు తీసుకోవాలని, లేకపోతే ఆమ్యాక్స్ సొసైటీలను బ్లాక్ లిస్టులో పెట్టాలని కోరారు. దీనికి కేకే మహేందర్‌రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు పేర్కొన్నారు.

స్కాలర్‌షిప్స్ రిజిస్ట్రేషన్ గడువు పెంపు

సిరిసిల్లటౌన్: 2024–25 సంవత్సరానికి కళాశాలల విద్యార్థులు స్కాలర్‌షిప్స్ కోసం ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు మార్చి 31 వరకు గడువు పొడిగించినట్లు జిల్లా ఎస్సీడీవో విజయలక్ష్మి సోమవారం ప్రకటనలో తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, డిజేబుల్, మైనార్టీ విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. ప్రతీ కాలేజీ ప్రిన్సిపాల్ డిజిటల్ కీ వారి పేరిట తీసుకోవాలన్నారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌లో క్రీడాకారుల ప్రతిభ



కోనరావుపేట: ఈనెల 4,5వ తేదీల్లో మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలు హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించగా మండల క్రీడాకారులు ప్రతిభ చాటారు. నిజామాబాద్ ఉన్నత పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడు గొట్టిముక్కల శేఖర్ 200 మీటర్ల పరుగులో బంగారు పతకం, కోనరావుపేటకు చెందిన గొట్టె రాంచంద్రం లాంగ్ జంప్, 100 మీటర్ల పరుగులో సిల్వర్ మెడల్ సాధించారు. వీరిని జిల్లా అధ్యక్షుడు సంగ స్వామి, ప్రధాన కార్యదర్శి మునీందర్ రెడ్డి, గ్రామ పెద్దలు అభినందించారు.

పంట రాగానే కొనుగోళ్లు ప్రారంభిస్తాం

సాక్షి స్పందన

వేములవాడరూరల్: కందులు పంట ఇంకా చేతికి రాలేదని రాగానే కేంద్రాలను ప్రకటించి కొనుగోళ్లు ప్రారంభిస్తున్నట్లు జిల్లా మార్క్‌ఫెడ్ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. సాక్షి దినపత్రికలో సోమవారం ×కందుల కొనుగోళ్లు జరిగేనా?‌ అనే శీర్షికన కథనం ప్రచురితమైంది. దీనికి స్పందించిన మార్క్‌ఫెడ్ అధికారులు కందిపంట ఈనెల చివరి వరకు లేదా ఫిబ్రవరి మొదటి వారంలో కోత జరుగుతుందని, దానికి ముందుగానే కేంద్రాలను ప్రకటించి కొనుగోళ్లు ప్రారంభిస్తామని ప్రకటనలో పేర్కొన్నారు.

ఆక్రమించిన భూములను అప్పగించాలి



ఎల్లారెడ్డిపేట: బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అక్రమంగా ఆక్రమించుకున్న భూములను వెంటనే ప్రభుత్వానికి అప్పగించాలని ఏఎంసీ చైర్మన్ సాబేరా బేగం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో పార్టీ నాయకులు రాస్తారోకో చేశారు. అనంతరం పార్టీ కార్యాలయంలో వారు మాట్లాడుతూ.. కొంతమంది దళారులు డబ్బులు తీసుకుని ఇతరుల పేరిట కూడా భూమిని లావుని పట్టా కింద ఇప్పించారన్నారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య వెంకటాపూర్ శివారులో మూడెకరాల 13గుంటల ప్రభుత్వ భూమిని తీసుకోవడం అన్యాయమన్నారు. సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు గౌస్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్, బాలయ్య, లక్ష్మారెడ్డి, నారాయణరెడ్డి, లక్ష్మి, తిరుపతిరెడ్డి, గణపతి, రాజేందర్, బాబు, బండారి బాల్‌రెడ్డి, బుచ్చాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

హోరెత్తిన నిరసనలు

• కార్మికులు, ఉద్యోగుల ఆందోళన • దద్దరిల్లిన కలెక్టరేట్

సిరిసిల్లటౌన్: జిల్లా కలెక్టరేట్ ప్రాంగణం సోమవారం దద్దరిల్లింది. కార్మిక సంఘాలు, విద్యార్థులు, ఉద్యోగులు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు హోరెత్తాయి. కార్మికులు, సమగ్ర ఉద్యోగుల హక్కుల సాధనకు వరుసగా ధర్నా కార్యక్రమాలు చేపట్టారు. ప్రభుత్వ తీరుపై నిరసనలతో నినాదాలు హోరెత్తించారు.

రెగ్యులరైజ్ చేయాలి



సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేసింది. సోమవారం సమగ్ర ఉద్యోగులు చేపడుతున్న 27వ రోజు దీక్షలో మద్దతు పలికి కలెక్టరేట్ ముట్టడించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ మాట్లాడారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల డిమాండ్లు పరిష్కరించాలని, సమ్మె చేస్తుంటే ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు. వెంటనే ఉద్యోగులందరినీ విద్యాశాఖలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు జాలపల్లి మనోజ్ కుమార్, కుర్ర రాకేశ్, జిల్లా నాయకులు సాయి భరత్, శివ, సమగ్ర శిక్ష ఉద్యోగులు దేవేందర్ భీమానాదన్, నరేందర్ , కోలా దేవరాజు, ఉపేందర్, చంద్రమౌళి, మల్లేశం, పావని, లలిత, లింగవ్వ, శ్యామల, నీరజ, భవాని పాల్గొన్నారు.

కనీస వేతనాలు చెల్లించాలి



మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేసి, కనీస వేతనం 26వేలు అమలు చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు మూశం రమేశ్ కోరారు. కార్మికుల పెండింగ్ జీతాలను చెల్లించాలని, తదితర సమస్యల పరిష్కారం కోరుతూ కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టి మాట్లాడారు.కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలు, సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. రెండు నెలల నుంచి కార్మికులకు వేతనాలు అందడం లేదని, వెంటనే విడుదల చేయాలని కోరారు. సీఐటీయూ జిల్లా నాయకులు అన్నల్‌దాస్ గణేశ్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కాసార శంకర్, పట్టణ అధ్యక్షుడు సుల్తాన్ నరసయ్య, రెడ్డిమల్ల రాజయ్య, రవీందర్, శ్రీనివాస్, మమత తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించండి



జిల్లాలోని సివిల్‌సప్లై కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు కోరారు. కలెక్టరేట్ ముందు కార్మికులతో కలిసి ధర్నా చేపట్టారు. ఆరు రోజులుగా సివిల్ సప్లయ్ హమాలీ కార్మికులు సిరిసిల్ల, వేములవాడలో సమ్మె చేస్తున్నారన్నారు. కార్మికులకు నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని, పనిభద్రత, ఈఎస్ఐ సౌకర్యాలు, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. నాయకులు అజ్జ వేణు, మల్లయ్య, శివలింగం, రాజిరెడ్డి, వెంకటేశం, రాగుల.భద్రయ్య, దుర్గయ్య, దేవయ్య, కోమటి కిరణ్, వెంకట్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.



ఎల్లారెడ్డిపేటలో రాస్తారోకో చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



చందుర్తి : ఒంటి కాలుపై నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

‘హామీలు అమలు చేయండి’



తంగళ్లపల్లి: తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బోయినపల్లి/ ముస్తాబాద్/ తంగళ్లపల్లి/ ఎల్లారెడ్డిపేట, కోనరావుపేట/గంభీరావుపేట/ చందుర్తి/వీర్నపల్లి: ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీలను అమలుచేయాలని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. సోమవారం సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాలోని ఆయా మండలాల్లో నిరసనలు చేపట్టారు. ఎన్నికల్లో రైతులకు రైతుభరోసా కింద రూ.15వేలు ఇస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మోసం చేసిందన్నారు. వెంటనే ఎకరానికి రూ.15వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న సినీహీరో సుమన్, సత్రం నాయకులు

వేములవాడ: వేములవాడలో ప్రారంభించిన అఖిల భారత శ్రీరాజరాజేశ్వరి రేణుకా ఎల్లమ్మ గౌడ నిత్యాన్నదాన సత్రం 2025 క్యాలెండర్‌ను ట్రస్ట్ వ్యవస్థాపక గౌరవ అధ్యక్షుడు, సినీహీరో తల్వార్ సుమన్ గౌడ్ చేతుల మీదుగా హైదరాబాద్‌లోని కూకట్‌పల్లిలో సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దక్షిణ కాశీగా పేరొందిన వేములవాడ రాజరాజేశ్వర స్వామి పుణ్యక్షేత్రంలో గౌడ నిత్యాన్నదాన సత్రం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ట్రస్టు చైర్మన్ మహంకాళి శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడారు. కార్యక్రమంలో మోర్ల ఏడుకొండలు గౌడ్, జై గౌడసేన జాతీయ అధ్యక్షుడు నర్సింహారావుగౌడ్, జై గౌడ సేన ఖమ్మం జిల్లా అధ్యక్షుడు చల్లారి సత్యనారాయణగౌడ్, ప్రచార కమిటీ అధ్యక్షుడు బొమ్మగంటి రామకృష్ణ గౌడ్, నాయకులు మూర్ల కామేశ్‌గౌడ్, రామకృష్ణ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

మంచి దస్తూరిని అలవర్చుకోవాలి

కోనరావుపేట: విద్యార్థులు మంచి దస్తూరిని అలవర్చుకోవాలని ఎస్సై ప్రశాంత్‌రెడ్డి అన్నారు. మండలంలోని ధర్మారం జెడ్పీ ఉన్నత పాఠశాలలో 20 రోజులుగా జరుగుతున్న మంచి దస్తూరి (కాలిగ్రఫీ) శిక్షణ ముగింపు కార్యక్రమానికి ఎస్సై ప్రశాంత్ రెడ్డి హాజరై విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. మంచి దస్తూరి కార్యక్రమాన్ని నిర్వహించిన శ్రీనివాస్‌ను సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

సిరిసిల్లటౌన్: జిల్లాకేంద్రంలోని కొత్త బస్టాండ్‌లో జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత నిబంధనలపై తెలంగాణ సాంస్కృతిక సారథి ఎడమల శ్రీధర్ రెడ్డి కళా బృందం అవగాహన కల్పించారు. వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని, హెల్మెట్ ధరించాలన్నారు. కళాకారులు పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి



సమావేశంలో పాల్గొన్న నాయకులు

వేములవాడరూరల్: వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ఏర్పడిన తర్వాత సోమవారం మొదటి సమావేశం జరిగింది. చైర్మన్ రొండి రాజు అధ్యక్షతన సమావేశం నిర్వహించగా మొదటిరోజు సాదాసీదాగా జరిగింది. రానున్న రోజుల్లో రైతులకు ఇబ్బంది లేకుండా పాలకవర్గం కృషి చేయాలన్నారు. సమావేశంలో వైస్ చైర్మన్ కనికరపు రాకేశ్, డైరెక్టర్ చీకోటి నాగరాజు, దైత కుమార్, పాలకుర్తి పర్శరాములు, ఖమ్మం గణేశ్, వస్తాద్ కృష్ణ, చెరుకు శంకర్, కత్తి కనకయ్య, మ్యాక స్రవంతి, గుర్రం విద్యాసాగర్, షేక్ సాబీర్ , తదితరులు పాల్గొన్నారు.

నియామకపత్రాలు అందజేత



సిరిసిల్లకల్చరల్: తెలంగాణ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం కార్యవర్గ సభ్యులను సోమవారం నియమించారు. మూడేళ్ల పాటు కొనసాగే నియామక ప్రక్రియలో అధికారుల సంఘం ఉపాధ్యక్షుడిగా జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం మోతీలాల్, సంయుక్త కార్యదర్శిగా డీఎంఅ జి అనిల్‌కుమార్, ప్రచార కార్యదర్శిగా వి. శ్రీధర్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా ఏఈఈ కంది వినయ్‌లు ఎన్నికయ్యారు. నియామక పత్రాలను అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ చేతుల మీదుగా సోమవారం కలెక్టరేట్‌లో అందుకున్నారు. కార్యక్రమంలో టీజీవో అధ్యక్షుడు సమరసేన, ఇతర ప్రతినిధులు జబీ, రాజు, అహ్మద్ రసూల్, అంజిరెడ్డి, అబ్దుల్ వాజిద్, ప్రీకాంత్, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

● **నేషనల్ ఇన్సూరెన్స్ ప్యానెల్ అడ్వకేట్‌గా మనోహర్**



తంగళ్లపల్లి : సిరిసిల్ల జిల్లా కోర్టులో నేషనల్ ఇన్సూరెన్స్ ఆఫ్ ఇండియా ప్యానెల్ అడ్వకేట్‌గా న్యాయవాది పిట్టల మనోహర్ సోమవారం నియమితులయ్యారు. మనోహర్ వేములవాడ వాస్తవ్యులు. మనోహర్ నియామకంపై వేములవాడ, సిరిసిల్ల బార్ అసోసియేషన్ న్యాయవాదులు శుభాకాంక్షలు తెలిపారు.

● **క్యాలెండర్ ఆవిష్కరణ**

సిరిసిల్లకల్చరల్: తెలంగాణ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను సోమవారం కలెక్టర్ సందీప్‌కుమార్‌ఝా, అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో యూనియన్ ప్రతినిధులు సమరసేన్ దేవానంద్, ఎస్‌డీ జబీ ఉల్లా, జిల్లా అధికారుల సంఘం అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, శేషాద్రి, జోగం రాజా, అంజిరెడ్డి, అబ్దుల్ వాజిద్, శ్రీకాంత్, చంద్రకళ, అనిల్‌కుమార్, సాగర్, సిబ్బంది పాల్గొన్నారు.

వేములవాడ: బహుజన క్లాస్ టీచర్ అసోసియేషన్ (బీసీటీఏ) 2025 క్యాలెండర్‌ను ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్ తన నివాసంలో ఆసంఘం నాయకులతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీసీటీఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్‌గౌడ్, ఉపాధ్యదు విక్కుర్తి లక్ష్మీనారాయణ, జిల్లా అధ్యక్షుడు పులి రాంగోపాల్‌గౌడ్, నాయకులు వీరగోని చైతన్య, వరనపర్తి మల్లేశం, జగన్ తదితరులు పాల్గొన్నారు.

● **మాల మహానాడు నాయకుల ముందస్తు అరెస్ట్**

సంక్షిప్త వార్తలు

ఎల్లారెడ్డిపేట: బీజేపీ కార్యాలయాల ముట్టడిలో భాగంగా ఆందోళనకు తరలివెళ్తున్న మాల మహానాడు నాయకులను ఎల్లారెడ్డిపేటలో పోలీసులు సోమవారం ముందస్తు అరెస్ట్ చేశారు. అరెస్ట్ చేసిన వారిలో ఎడ్ల రాజ్‌కుమార్, రాజు తదితరులున్నారు.

● **ఆటో యూనియన్ కార్యవర్గం**

బోయినపల్లి: మండల ఆటోయూనియన్ కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు యూనియన్ నాయకులు సోమవారం తెలిపారు. మండల అధ్యక్షుడిగా పెగ్గెర్ల సురేశ్, గౌరవ అధ్యక్షుడిగా ఎడపల్లి లచ్చయ్య, ఉపాధ్యక్షులుగా కట్ట తిరుపతి, పులి చంద్రయ్య, ఎడపల్లి శ్రీరాములు, కోశాధికారి, ప్రధానకార్యదర్శిగా నల్లగొండ శ్రీనివాస్ ఎన్నికైనట్లు పేర్కొన్నారు.

● **నూతన కార్యవర్గం**

వేములవాడ: వేములవాడలోని ఉత్తర తెలంగాణ జిల్లాలకు చెందిన బీసీ సాధికారిత సంఘం కార్యాలయంలో రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం గౌరవాధ్యక్షుడు కొండ దేవయ్య సమక్షంలో జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షుడు పొలాస నరేందర్ జిల్లా నూతన కార్యవర్గాన్ని సోమవారం ప్రకటించారు. పొలాస నరేందర్ అధ్యక్షుడు, గాజుల బాలయ్య వర్కింగ్ ప్రెసిడెంట్, తీగల శేఖర్‌గౌడ్ ప్రధానకార్యదర్శిగా, మారం కుమార్ ఉపాధ్యక్షుడిగా, కందుకూరి రామాగౌడ్ కార్యదర్శిగా, దుంపేట రవీందర్ ఉపాధ్యక్షులు, అంబాటి సంతోష్ ప్రచార కార్యదర్శి, మైలారం రాము అధికార ప్రతినిధిగా, ఎండీ.పీర్ మహ్మద్ కార్యనిర్వహక కార్యదర్శిగా, చింతకుంట వెంకటేశ్ కార్యనిర్వాహక కార్యదర్శిగా, సీలం శేఖర్, చొప్పదండి వేణు కార్యదర్శిగా, దొంత శ్రీనివాస్ కార్యనిర్వహక కార్యదర్శులుగా నియామక పత్రాలు నియామక పత్రాలు అందుకున్నారు.

● **ఇంటి నిర్మాణంపై వివాదం**

సిరిసిల్లటౌన్: స్థానిక శాంతినగర్‌లోని ఓ ఇంటి నిర్మాణం వివాదానికి దారితీసింది. స్థానికులు కలిసి సదరు నిర్మాణం ఎదుట నిరసన తెలిపి, కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. తమ కాలనీలో రోడ్డును ఆక్రమించి ఇంటిని నిర్మిస్తున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కోరారు. తాము అడ్డుకోవడానికి ప్రయత్నించగా యజమాని ఇతరులను తీసుకొచ్చి భయభ్రాంతులకు గురిచేశారన్నారు. తమకు న్యాయం చేయాలని రూప, మల్లేశం, లత, సునీత, నర్సయ్య కోరారు.

● **ఇద్దరిపై అట్రాసిటీ కేసు**

ఇల్లంతకుంట : మండలంలోని సిరికొండలో భూతగాద విషయంలో కులం పేరుతో దూషించిన ఇద్దరిపై అట్రాసిటీ కేసు సోమవారం నమోదు చేసినట్లు ఇల్లంతకుంట ఎస్సై శ్రీకాంత్‌గౌడ్ తెలిపారు. ఇరు కుటుంబాల మధ్య ఉన్న భూ వివాదం నేపథ్యంలో గొల్లపల్లి అజయ్, అనిల్ కులం పేరుతో దూషిస్తూ దాడి చేశారని బాధితుడు దాసరి ప్రశాంత్ ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

● **పురుగుల మందుతాగి వ్యక్తి ఆత్మహత్య**

ఇల్లంతకుంట : మండలంలోని వల్లంపట్ల గ్రామానికి చెందిన తడకమడ్ల రమణారెడ్డి (38) పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు.రమణారెడ్డి గ్రామంలో ఫర్టిలైజర్ షాప్ నడుపుతున్నాడు. కరీంనగర్‌లోని ఓ రైస్ మిల్ యజమాని వద్దకు వెళ్లి తిరిగొస్తుండగా బద్దిపెల్లి గ్రామంలో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు గ్రామస్తులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి భార్య ఇద్దరు కూతుళ్లు ఉన్నారు.



ముస్తాబాద్: మండలంలోని తెర్లుమద్దిలో మానేరు ప్రాజెక్టు కుడి కెనాల్ పూర్తిగా తుంగ, గడ్డి పిచ్చి మొక్కలతో నిండిపోయింది. ప్రాజెక్టు అధికారులు తెర్లుమద్ది వరకు టైబందీ తీర్మానం చేయలేదు. కేవలం వారానికి ఒకరోజు మాత్రమే తెర్లుమద్ది వరకు నీటిని విడుదల చేస్తున్నారని, ఆ నీరుకూడా తెర్లుమద్ది వరకు చేరడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. టైబందీ మేరకు నీటిని అందించి, కెనాల్‌ను శుభ్రం చేయాలని కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి:
రవికుమార్, డీఈఈ, ఇరిగేషన్, సెల్ :9963555560

వాట్సాప్ చేయండి..
మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి ‘సాక్షి’ కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9440243048, 9705346626

కాంగ్రెస్ నాయకుల సంబరాలు



వేములవాడ : అమరవీరుల స్తూపం వద్ద సంబరాల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



రుద్రంగి : సంబరాల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు



ముస్తాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

వేములవాడ : పంటలు సాగు చేసే రైతులకు రైతు భరోసా కింద రూ12వేలు పెట్టుబడి సాయం అందించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించడాన్ని హర్షిస్తూ వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి అమరవీరుల స్తూపం వద్ద సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్‌గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, మార్కెట్ కమిటీ, మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేశ్, కనికరపు రాకేశ్, డైరెక్టర్లు సాబీర్, వస్తాద్ కృష్ణ, నాయకులు రమేశ్, పుల్కం రాజు, తదితరులు పాల్గొన్నారు.

రైతును రాజు చేయడమే లక్ష్యం

రుద్రంగి: రైతులు రాజును చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపడుతుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. మండలకేంద్రంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కార్యక్రమాలకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ రైతులతో సంబరాల్లో పాల్గొన్నారు. మండల కాంగ్రెస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

వేములవాడరూరల్: వేములవాడ రూరల్ మండల కాంగ్రెస్ నాయకులు సంబరాలు నిర్వహించారు. రైతుభరోసా, రైతు రుణమాఫీ, నూతన రేషన్ కార్డులు, ఇల్లు లేనివారికి ఇందిరమ్మ ఇళ్లపై కేబినెట్‌లో ఆమోదం తెలిపిన సందర్భంగా వేములవాడ రూరల్ మండల అధ్యక్షుడు వకులాభరణం శ్రీనివాస్ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బాణాసంచా పేల్చి స్వీట్లు పంచారు. మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, రంగు వెంకటేశ్, ప్రవీణ్, నేదూరి రమేశ్, శ్రీనివాస్,అడ్డిక శ్రీనివాస్ రెడ్డి, విష్ణు, చల్లా సురేశ్, కొండవేణి తిరుపతి, నేదూరి దేవరాజు, తదితరులు పాల్గొన్నారు.

చందుర్తి : కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చింతపంటి రామస్వామి ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి గొట్టే ప్రభాకర్, రుద్రంగి మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు బొజ్జ మల్లేశం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మధు, ఏనుగు లచ్చిరెడ్డి, సనుగుల సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు ముష్కు ముకుందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కోనరావుపేట: కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో రైతుపండుగను నిర్వహించారు. కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ ఫిరోజ్‌పాషా, కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్‌మోహన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, వైస్‌చైర్మన్ ప్రభాకర్, నాయకులు డైరెక్టర్లు, నాయకులు పాల్గొన్నారు

ముస్తాబాద్: ముస్తాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు క్షీరాభిషేకం చేశారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యెల్ల బాల్‌రెడ్డి మాట్లాడారు. అనంతరం పటాకులు పేల్చి సంబరాలు జరిపారు. తలారి నర్సింలు, కొండం రాజిరెడ్డి, వెల్ముల రాంరెడ్డి, శ్రీనివాస్, మెరుగు యాదగిరి, కొండల్‌రెడ్డి, అంజనేయులు, నరేశ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

గంభీరావుపేట: మండలకేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబురాలు నిర్వహించారు. పటాకులు కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మండ్లు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హమీద్, నాయకులు పిట్ల వెంకటి, రాంచంద్రారెడ్డి, అజ్మీర భాస్కర్, గంగి స్వామి, అంజిరెడ్డి, రాజశేఖర్ పాల్గొన్నారు.

తంగళ్లపల్లి: మండలకేంద్రంలోని మండెపల్లి చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ప్రవీణ్ జేటోని ఆధ్వర్యంలో సంబరాలు జరిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

రైతులను మోసగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం



మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

బోయినపల్లి: అధికారంలోకి వస్తే రైతులకు ఎకరానికి రూ.15 వేలు రైతుభరోసా సాయం అందిస్తామన్న కాంగ్రెస్ ఇపుడు మాట మార్చి రూ. 12 వేలు ఇస్తామని చెప్పి రైతులను మోసం చేసే ప్రయత్నం చేస్తోందని బీజేపీ మండల అధ్యక్షుడు గుడి రవీందర్‌రెడ్డి ఆరోపించారు. మండలకేంద్రంలో సోమవారం విలేకర్లతో మాట్లాడుతూ కౌలు రైతులకు, రైతు కూలీలకు సాయం చేస్తానని చెప్పి ఆచరణలో చేయడం లేదన్నారు. రూ. 2 లక్షల రుణమాఫీ కాక రైతులు ఇబ్బంది పడుతున్నారన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు. ఉదారి నర్సింహాచారి, శ్రీనివాసరెడ్డి, ఎడపల్లి పరశురామ్, బోగోజి గంగాదర్‌చారి, క్యాతం తిరుపతిరెడ్డి, బొంగాని అశోక్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

కోనరావుపేట: సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని కనగర్తిలో మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలియని వ్యక్తులు ఫోన్ చేసి ఓటీపీ, బ్యాంక్ ఖాతా వివరాలు అడిగితే చెప్పకూడదని, ఖాతానుంచి డబ్బులు డ్రా అయినట్లు మెసేజ్ వస్తే వెంటనే 1930కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు. యువకులు గంజాయి తదితర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. ఎస్సై ప్రశాంత్‌రెడ్డి, సింగిల్‌విండో వైస్ చైర్మన్ అనుపాటి భూంరెడ్డి, మాజీ సర్పంచ్ బాపురెడ్డి, ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షుడు రావులపెల్లి మహిపాల్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ వంగపెల్లి దేవరాజు గ్రామస్తులు పాల్గొన్నారు.

● **ఆరో రోజుకు చేరిన నిరవధిక సమ్మె**

తంగళ్లపల్లి: తమ డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ ఇందిరమ్మకాలనీలో సివిల్ సప్లయ్ హమాలీ కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మె సోమవారం ఆరో రోజుకు చేరుకుంది. హమాలీ కార్మికులు మాట్లాడుతూ ప్రభుత్వం తమ డిమాండ్లను నెరవేర్చాలని కోరారు.